54 మందికి సీనియర్ సహాయకులుగా పదోన్నతులు

అనంతపురం, జనవరి 19 (అనంత ప్రభ)
జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్యం క్రింద పనిచేస్తున్న ముప్పై (30) మంది జూనియర్ సహాయకులకు మరియు ఇరవై నాలుగు (24) టైపిస్టులు, మొత్తం యాభై నాలుగు (54) మందికి సీనియర్ సహాయకులుగా పదోన్నతులను కల్పిస్తూ ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు, జడ్పీ కార్యాలయంలోని వారి చాంబర్ నందు స్థల నియామక ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ పదోన్నతి పొందిన ఉద్యోగులు వ్యవస్థకు, శాఖకు మంచి పేరు తీసుకువచ్చేలా భాద్యతగా ప్రజలకు సేవలు అందించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ జి.శివ శంకర్ గారు, ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ జి.వెంకట సుబ్బయ్య గారు, ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ సిబ్బంది మరియు పదోన్నతి పొందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ ద్వారానే అన్ని యూనిట్ల పంపిణీ జరగాలి
ఎమ్మార్పీఎస్ ఉ డివిఎంసి జిల్లా సభ్యులు బి.సి.ఆర్. దాస్ డిమాండ్

అనంతపురం, జనవరి 19 (అనంత ప్రభ)
ఏపీ ప్రభుత్వానికి, ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర అధికారులకు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు ఎమ్మార్పీఎస్ ఉ డివిఎంసి జిల్లా సభ్యులు బి.సి.ఆర్. దాస్ విజ్ఞప్తి చేశారు. ఏ రకమైన యూనిట్ల పంపిణీ అయినా తప్పనిసరిగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారానే, రికార్డెడ్ విధానంలో నిర్వహించాలని ఆయన కోరారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ -- గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో చిన్నకారు రైతులు, నిరుపేద దళితుల కోసం మోటర్లు, ట్రాన్స్ఫార్మర్లు, వైర్లు, కరెంట్ పోల్స్, ఆటోలు, నాలుగు చక్రాల వాహనాలు, పారిశుద్ధ్య కార్మికుల కోసం చెత్త సేకరణ వాహనాలు, శనగకాయల మిషన్లు, బ్రిక్స్ యూనిట్లు, భూమి కొనుగోలు వంటి పథకాలను ఎస్సీ కార్పొరేషన్ ద్వారా గెజిట్ ప్రకటనలతో ఎంపికైన లబ్ధిదారులకు పంపిణీ చేసేవారని గుర్తు చేశారు.
కానీ గత వైసీపీ ప్రభుత్వం ఈ పథకాలను పూర్తిగా రద్దు చేయడమే కాకుండా, ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను నాలుగు సంవత్సరాల పాటు పక్కదారి పట్టించిందని, కోవిడ్--19 కారణంగా ఒక సంవత్సరం బడ్జెట్‌ను కూడా సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. ఎస్సీ/ఎస్టీ కార్పొరేషన్లను నిర్వీర్యం చేసి దళితులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.
ప్రస్తుతం ఎనచవతీతీఎసచవతీతీఛష్టిసి ద్వారా గానీ, 60 శాతం సబ్సిడీ పథకాల ద్వారా గానీ అమలు చేసే అన్ని యూనిట్లను ఎస్సీ కార్పొరేషన్ ద్వారానే నిర్వహించి, పారదర్శకంగా ఎంపికైన లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొంతమంది పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఆటోలు, ఇతర యూనిట్లు ఇస్తున్నట్లు సమాచారం వస్తోందని, కూటమి ప్రభుత్వానికి అత్యధికంగా మద్దతిచ్చిన దళితులను విస్మరించకూడదని ఆయన స్పష్టం చేశారు.
అదేవిధంగా దళితులకు మూడు ఎకరాల భూమి కేటాయించి సామాజిక హోదా కల్పించాలని రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులను బి.సి.ఆర్. దాస్ విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ డివిఎంసి నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఘనంగా యోగి వేమన జయంతి వేడుకలు

అనంతపురం, జనవరి 19 (అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు తెలుగుదేశం క్యాంపు కార్యాలయం నందుకూటమి యం. యల్. ఏ. దగ్గుపాటి ఆధ్వర్యంలో యోగి వేమన జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వం
యోగివేమన పద్యాలు సమాజాన్ని చైత్యనం చేశాయి.. టీడీపీ నేతలు
ఒకప్పుడు వ్యసనాలకు బానిసై..చివరకు తనను తాను మార్చుకున్నారు
సమాజంలో రుగ్మతలను తన పద్యాల ద్వారా పారద్రోలారు
నేటికీ విశ్వదాభిరామ వినురవేమ అన్న పద్యాలు వింటున్నాం
వేమన జీవితం ఎంతో మందికి ప్రేరణ, స్ఫూర్తి.. టీడీపీ నేతలుఈ కార్యక్రమం పార్టీ అధినేతలు పాలుగోన్నారు.

అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఘనంగా యోగి వేమన జయంతి వేడుకలు

అనంతపురం, జనవరి 19 (అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు తెలుగుదేశం క్యాంపు కార్యాలయం నందుకూటమి యం. యల్. ఏ. దగ్గుపాటి ఆధ్వర్యంలో యోగి వేమన జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వం
యోగివేమన పద్యాలు సమాజాన్ని చైత్యనం చేశాయి.. టీడీపీ నేతలు
ఒకప్పుడు వ్యసనాలకు బానిసై..చివరకు తనను తాను మార్చుకున్నారు
సమాజంలో రుగ్మతలను తన పద్యాల ద్వారా పారద్రోలారు
నేటికీ విశ్వదాభిరామ వినురవేమ అన్న పద్యాలు వింటున్నాం
వేమన జీవితం ఎంతో మందికి ప్రేరణ, స్ఫూర్తి.. టీడీపీ నేతలుఈ కార్యక్రమం పార్టీ అధినేతలు పాలుగోన్నారు.

సంత మార్కెట్ కు స్థల పరిశీలన

యాడికి, జనవరి 19 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని సంతమార్కెట్ నిర్వహణకు సంబంధించి తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు టి.డి.పి. నాయకులు సోమవారం కుంట ప్రాంతాన్ని పరిశీలించారు. యాడికిలో ప్రతి సోమవారం నిర్వహించే సంతమార్కెట్‌ను గతంలో మాజీ శాసనసభ్యులు జె.సి. ప్రభాకర్ రెడ్డి గారు సొంత నిధులతో నిర్మించిన కళ్యాణ మండపంలో వ్యాపారులు నిర్వహించుకుంటూ వచ్చారు. అయితే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా కళ్యాణ మండపాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవాలనే ఉద్దేశంతో, నాలుగు నెలల క్రితం మండల కేంద్రంలో పర్యటించిన శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి గారు మార్కెట్ వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా అనువైన స్థలాన్ని గుర్తించాలని స్థానిక నాయకులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో సోమవారం టిడిపి జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీపీ వేలూరి రంగయ్య, టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆది, టిడిపి మాజీ మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్‌లతో కలిసి మండల కేంద్రములో ఉన్న కుంట ప్రాంతంలో మార్కెట్ నిర్వహణకు అనువైన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు వెలిగండ్ల ఆదినారాయణ, మైనార్టీ అధ్యక్షుడు సుబహాన్, దాసరి రామచంద్ర, చిట్టిబాబు, సెల్ పాయింట్ చాంద్ బాషా, ఫైబర్ చందు, షేక్షావలి, కోటవీధి షేక్షా, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

సర్వం త్యాగం చేసిన మహనీయుడు యోగివేమన, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

ఆత్మకూరు, జనవరి 19 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గోరంట్ల మండలంలో సోమవారం రోజున జరిగిన యోగి-వేమన నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం సర్వం త్యాగం చేసిన మహనీయుడు యోగివేమన అని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అతిపెద్ద విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది. వేమారెడ్డి తన సూక్తులతో ప్రపంచానికి దశా దిశా నిర్దేశించాడని ఆయన ప్రపంచస్థాయిలో కీర్తి పొందారని అలాంటి వ్యక్తి కులంలో మనం పుట్టడం పట్ల గర్వించాలిని ఆయనకు కీర్తి ప్రతిష్టలు, గౌరవం నిలబడేలా మన వ్యవహార శైలి, అలవాట్లు ఉండాలిని రెడ్లు అందరూ ఐక్యతగా ఒక తాటిపై ఉండి యోగివేమన ఆశయాలను కొనసాగించాలని పదిమందికి సాయం చేసే వారు కులాలకు సాయం చేసే గుణం అప్పు చేసిన పదిమందికి సాయం చేసేవారే రెడ్డి అని అలాంటి గుణం ఉంది కాబట్టే అన్ని కులాల వారు నమ్మకంతో మనల్ని ఆదరిస్తున్నారు. ఈ క్రమంలోనే మన రాష్ట్రంతో పాటు పురుగు రాష్ట్రాల్లోనూ అనేకమంది రెడ్లు ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, తదితర ప్రజాప్రతినిధులు అవుతున్నారు. ప్రజల నమ్మకాన్ని మనం పోగొట్టుకోకూడదని రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటే మూడు పూటలా అన్నం తింటామనే నిరుపేదల నమ్మకాన్ని వమ్ము చేయకూడదని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు

శ్రీ యోగివేమన దేవా రథ 374వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఈరలక్కప్ప

మడకశిర , జనవరి 19 (అనంత ప్రభ)
మడకశిర పట్టణంలోని యోగివేమన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మడకశిర నియోజకవర్గం వైస్సార్సీపీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప గారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప గారు మాట్లాడుతూ యోగివేమన (వేమన రెడ్డి)ప్రజాకవి, తాత్వికుడు, సామాజిక సంస్కర్త

యోగివేమన గారు తెలుగు సాహిత్యంలో అజరామరులు
సమాజంలోని అంధవిశ్వాసాలు, కులవ్యవస్థ, అజ్ఞానం వంటి దుష్టాచారాలపై తన పద్యాల ద్వారా తీవ్ర విమర్శ చేశారు. సత్యం, నీతి, మానవత్వం, సమానత్వం వేమన తత్వానికి ప్రాణం. సాధారణ ప్రజలకు అర్థమయ్యే సరళమైన భాషలో లోతైన తాత్విక భావాలను చెప్పిన మహనీయుడు వేమన రెడ్డి.

ఆయన పద్యాలు నేటికీ సమాజానికి దారి చూపుతున్నాయి.

వేమన బోధనలు
-- సత్యమే మార్గం
-- మానవత్వమే మతం
-- కుల, మత భేదాలకు అతీతంగా సమానత్వం
-- కర్మే ఫలం ఇస్తుంది
యోగివేమన గారి ఆలోచనలు ప్రతి తరానికి ప్రేరణగా నిలుస్తాయి అని ఈరలక్కప్ప గారు తెలియజేసారు

అట్టహాసంగా '8వ అనంత లఘు చిత్రోత్సవం--2026' పోస్టర్ ఆవిష్కరణ
రైతు ఇతివృత్త లఘు చిత్రాలకు ప్రత్యేక అవార్డులు
జనవరి 27 నుంచి 31 వరకు చిత్రోత్సవ వేడుకలు

ఉరవకొండ, జనవరి 19 (అనంత ప్రభ)
అనంతపురం నగరంలోని సప్తగిరి భవన్‌లో ఆదివారం '8వ అనంత లఘు చిత్రోత్సవం--2026'కు సంబంధించిన ప్రత్యేక పోస్టర్‌ను అట్టహాసంగా ఆవిష్కరించారు. అనంతపురం ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ చిత్రోత్సవంలో భాగంగా 'రైతు ఇతివృత్తం'తో రూపొందించిన లఘు చిత్రాలకు అందించే ప్రత్యేక అవార్డుల పోస్టర్‌ను జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగమల్లి ఓబులేష్ ఆవిష్కరించారు.
ఈ చిత్రోత్సవం జనవరి 27న ప్రారంభమై 31వ తేదీ వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా ప్రముఖ సినీ దర్శకులు, స్టార్ నటులు, నిర్మాతలు హాజరై విజేతలకు అవార్డులను ప్రదానం చేయనున్నారు. చిత్ర పరిశ్రమకు సంబంధించిన ప్రముఖుల పాల్గొనడం వల్ల ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణ ఏర్పడనుంది.
ఇక జనవరి 28వ తేదీన 'ూ× మొబైల్ ఫిల్మ్ మేకింగ్' అంశంపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మొబైల్ ఫోన్‌ల ద్వారా చిత్ర నిర్మాణంపై ఆసక్తి ఉన్న యువతకు ఇది ఎంతగానో ఉపయోగపడనుంది.
ఎంట్రీల ఆహ్వానం
ఔత్సాహిక లఘు చిత్ర నటులు, దర్శకులు, నిర్మాతలు తాము రూపొందించిన లఘు చిత్రాలను జనవరి 20వ తేదీలోపు పంపాల్సిందిగా నిర్వాహకులు తెలిపారు. చిత్రాలను యూట్యూబ్ లేదా గూగుల్ డ్రైవ్ లింక్ ద్వారా పంపవచ్చని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9676350681 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.
ఈ సందర్భంగా అనంతపురం ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు రషీద్ బాషా మాట్లాడుతూ, రైతుల వాస్తవ పరిస్థితులు, వారి సమస్యలు, పోరాటాలను సమాజానికి తెలియజేసే లఘు చిత్రాలను ప్రోత్సహించడమే ఈ చిత్రోత్సవం ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతుల జీవితాలను ప్రతిబింబించే నాణ్యమైన చిత్రాలు ఈ వేదిక ద్వారా వెలుగులోకి రావాలని ఆకాంక్షించారు.

టీడీపీ కార్యకర్తకు నివాళి అర్పించిన ధర్మతేజ, టీడీపీ నాయకులు

కళ్యాణదుర్గం , జనవరి 19 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం విట్లంపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త కాటా తిమ్మప్ప అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి సూచనల మేరకు గ్రామానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరమార్శించి ధైర్యంగా ఉండాలని చెప్పిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ గారు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కర్లకుంట రామాంజనేయులు, బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, బొమ్మగానిపల్లి మాజీ సర్పంచ్ తిమ్మప్ప చౌదరి, రాజేష్, భీమలింగ, రాజేష్ తదితరులు

పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ కార్యక్రమంలో 122 పిటిషన్లు స్వీకరణ

అనంతపురం, జనవరి 19 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ ఐపిఎస్ ఈరోజు స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గారు ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటిని తక్షణమే పరిశీలించి చట్టపరిధిలో పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా...ఈ కార్యక్రమానికి హాజరైన పిటిషనర్లు మరియు వారి వెంట వచ్చిన వారికి ఇస్కాన్ సంస్థ వారి సహకారంతో ఉచిత భోజన ఏర్పాట్లు చేయడం జరిగింది. పోలీసు అధికారులు పాల్గొని స్వయంగా వారే భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ప్రజలు జిల్లా పోలీస్ యంత్రాంగానికి మరియు ఇస్కాన్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పిజిఆర్‌చవతీతీఎస్ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ అధికారి శ్రీ అశ్విని మణిదీప్ గారు, అనంతపురం మహిళా డీఎస్పీ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

జనవరి 21,22 న తిరుపతిలో జరిగే మహిళా ప్రజా ప్రతినిధుల సమావేశానికి హాజరుకానున్న శ్రీమతి పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి, జనవరి 19 (అనంత ప్రభ)
జనవరి 21, 22న తిరుపతిలో జరిగే మహిళ శిశు సంక్షేమం ,వయోవృద్ధులు ,దివ్యాంగుల సంక్షేమ అభివృద్ధి కోసం ప్రభుత్వం నియమించిన శాసన సభ,మండలిలో ప్రాతినిధ్యం వహిస్తున్న మహిళా ప్రజా ప్రతినిధుల సభ్యుల సమావేశానికి ఈ కమిటీలో సభ్యురాలైన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి హాజరుకానున్నారు.మహిళల భద్రతకు, మహిళా అభ్యున్నతికి ,శిశు సంక్షేమం మరియు దివ్యాంగులు , వయోవృద్ధులు ట్రాన్స్ జెండర్లు సంక్షేమం కోసం శాసనసభ ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు తిరుపతిలో ఈ కమిటీ అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి గారి అధ్యక్షతన జరిగే మీ సమావేశానికి హాజరవుతారు. కమిటీ సభ్యులుగా గల్లా మాధవి ,దాసరి సుధా, నీల విజయశ్రీ ,పరిటాల సునీత ,పల్లె సింధూర రెడ్డి ,వేమూరి ప్రశాంతి రెడ్డి ,నాగ మాధవి ,సత్యప్రభ శాసనమండలి సభ్యులు కల్పలత రెడ్డి కావలి గ్రీష్మ ప్రసాద్ ,పివి మధుసూదన్ లు కమిటీ సభ్యులుగా హాజరుకానున్నారు

టిడిపి మైనార్టీ అధ్యక్షుడు దాదా ఖలందర్ పై వైసీపీ నాయకుల దాడిని ఖండించిన జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు

పుట్టపర్తి, జనవరి 18 (అనంత ప్రభ)
జిల్లావ్యాప్తంగా పరిసర అటవీ ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేసేందుకు పోలీసు శాఖ ప్రత్యేక డ్రోన్ పర్యవేక్షణ నిర్వహించింది. అటవీ ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తుల సంచారం, అక్రమ కార్యకలాపాలు, మరియు ప్రజా భద్రతకు విఘాతం కలిగించే పరిస్థితులను గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ఆదివారం డ్రోన్ ద్వారా అటవీ ప్రాంతంలోని భౌగోళిక పరిస్థితులు, మార్గాలు, చెరువులు, మరియు అనుమానాస్పదగా కనిపించే చలనాలను రికార్డు చేయడం జరిగింది.
పోలీసు అధికారుల సమాచారం ప్రకారం, ఇటువంటి డ్రోన్ పర్యవేక్షణలు తరచుగా నిర్వహించడం ద్వారా మండలంలో నేర కార్యకలాపాలను అరికట్టడంలో పెద్దగా ఉపయోగపడుతుందని, ప్రజలు ఎటువంటి అనుమానాస్పద చలనం గమనించినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని పోలీసులు కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సై , స్థానిక పోలీసు సిబ్బంది, మరియు సాంకేతిక బృందాల సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ భైరవలింగేశ్వరునికి ప్రత్యేక పూజలు

యాడికి, జనవరి 19 (ఆనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని కొండపైన వెలసిన శ్రీ విజయాంబికా సమేత బైరవలింగేశ్వర స్వామి ఆలయంలో మాఘమాసం తొలి సోమవారం సందర్భంగా స్వామివారికి ఘనంగా ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు భక్తుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక పూజాది కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మాఘమాసం పురస్కరించుకుని శ్రీ బైరవలింగేశ్వర స్వామి మరియు అమ్మవార్లకు ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులు ఈ పవిత్ర మాఘమాసంలో స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు